# కనువిప్పు

-గరిశకుర్తి రాజేంద్ర

ఆఫీసులో అసహనంగా ఫైళ్ళు తిరగేస్తూ ఓ సిగరెట్ అంటించాడు రాఘవ.

"సార్! మీకు టెలిగ్రాం!" అంటూ టెలిగ్రాం అందించి సంతకం తీసుకొని తుర్రుమన్నాడు మెసెంజర్. ఆత్రంగా టెలిగ్రాం విప్పి అందులోని సందేశం అందుకున్నాడు రాఘవ.

"రజని హాడ్ ఎన్ ఈజీ డెలివరీ... స్టార్ట్."

మళ్ళీ మళ్ళీ అవే అక్షరాలు చదువుకొని ఆలోచనలో పడ్డాడు రాఘవ. రజనికి సుఖ ప్రసవం అయింది సరే! ఇంతకూ ఆడపిల్లా? మగపిల్లాడా?

ఖచ్చితంగా మగపిల్లాడే! తను వద్దను కున్నాక... ఎలాపుడుతుంది?

తాను ఓ కొడుక్కి తండ్రి నయ్యానని నమ్మకం కుదిరాక ఉత్సాహం, తొందరా ఎక్కువయ్యాయి రాఘవకు.

ఆ పూటకు పర్మిషన్ తీసుకుని రెండు రోజులు సెలవుపడేసి కరీంనగర్ బయలుదేరాడు.



ఎప్పుడెప్పుడు తన కొడుకును చూద్దామా అని ఆత్రుత పడ్తున్నాడేమో - బస్సు ఎంత వేగంగా వెళ్ళినా ఇంకా నెమ్మదిగానే వెళ్తున్నట్లనిపిస్తోంది. ఆత్రంగా బస్సు దిగి రజనిని అడ్మిట్ చేసిన నర్సింగ్‌హోమ్ వైపు నడిచాడు.

పేషంట్లతో, వాళ్ళకోసం వచ్చే బంధువులతో నర్సింగ్‌హోమ్ కిటకిటలాడిపోతోంది.

రజని బెడ్ వద్దకు వెళ్ళి అక్కడి దృశ్యం చూసి ఆశ్చర్యపోయాడు. ఏదో యుద్ధంలో జయించిన దాన్లా విజయగర్వంతో అలసటగా ఆదమరచి, హాయిగా నిద్రపోతోంది రజని.

ఆమె పక్కలో కేరింతలు కొడుతూ పండంటి బిడ్డ. పరిశీలనగా చూశాడు...

"బాబూ! ఇప్పుడేనా రావటం? రజనిని లేపేదా?" అంటూ పలకరించింది రజనితల్లి శ్యామలమ్మ.

"వద్దులెండి! ఇంతకూ ఈ పాప?" అంటూ సందేహంగా ఆగిపోయాడు రాఘవ.

"పండంటి ఆడపాప."

షాక్ తిన్నాడు రాఘవ. తనకు పుట్టింది బాబు కాదు ఆడపిల్ల. కోపం కట్టలు తెంచుకొంది. ఉక్రోశం, అసహనంతో డాక్టర్ రూమ్‌లోకి విసవిసా నడిచాడు.

"రండి, రాఘవ గారూ" అంటూ కుర్చీ చూపించింది డాక్టర్‌పద్మ.

"చెప్పండి డాక్టర్! మీరు, రజనీ కలిసి నన్నెందుకిలా మోసం చేశారు? నా కలలు కల్లలు చేశారు." ఆవేశంగా అడిగాడు రాఘవ.

"మిమ్మల్ని మీరు కంట్రోల్ చేసుకోండి! నేను చెప్పేది సావధానంగా వినండి." అనునయంగా అంది డాక్టర్ పద్మ.

"చెప్పండి డాక్టర్! ఎన్.డి. టెస్టులో పుట్ట బోయేది ఆడపిల్లని తెలిసినా నాతో అబ్బాయి అని అబద్ధం చెప్పారు అవునా? ఎందుకు చేశారీపని?" కోపంగా అన్నాడు రాఘవ.

"నిజమే రాఘవా! ఆరోజు నీతో అబద్ధమాడిన మాట నిజం! కానీ డాక్టర్‌గా అది నా బాధ్యత అనుకున్నాను. అందుకే అలా చేశాను." శాంతంగా చెప్పింది డాక్టర్ పద్మ.

"ఏవిటీ మీరు సాధించింది? ఎందుకలా అబద్ధ మాడాల్సి వచ్చింది?" అన్నాడు రాఘవ కఠినంగా.

"అలా అడుగు చెబుతాను. నీ భార్యకు గొడ్రాలన్న పేరు రాకుండా ఉండేందుకు. మీ ఇల్లు దీపంలేని ఇంటిలా, పిల్లలు లేని ఇల్లు కాకూడదని." ఆశ్చర్య పోయాడు రాఘవ.

డాక్టర్ చెప్పేది నిజమో? అబద్ధమో? తేల్చుకోలేక ప్రశ్నార్థకంగా చూశాడు.

"నిజం రాఘవా! నీ మూర్ఖత్వంతో, ఆడ పిల్లలంటే భారమన్న నీ పిచ్చినమ్మకంతో ఇప్పటికే నీ భార్యకు రెండుసార్లు అబార్షన్ చేయించావు. మూడవసారి కూడా నీకు పుట్టబోయేది ఆడపిల్లనే అని తెలిసినా, నీ భార్య కోరికను కాదనలేక, మరోదారిలేక అలా ఓ చిన్న అబద్ధం చెప్పాను. నీకు మూర్ఖత్వమే తప్ప మరేమీ తెలియదు. ఈసారి కూడా నీ భార్యకు అబార్షన్ చేయించి ఉంటే నీకసలు సంతానయోగమే ఉండేదికాదు! నీ భార్యకు గర్భసంచి తీసెయ్యడం తప్పనిసరి అయ్యేది. ఇప్పుడు చెప్పు రాఘవా! నీ అర్థం లేని భయంకోసం సంతానం లేకపోయినా సహించేవాడివా? లేక మగ సంతతికోసం మరో పెళ్ళి చేసుకోడానికి సిద్ధపడేవాడివా?..." శాంతంగా అడిగింది డాక్టర్.



## పెన్ను

"ఎప్పుడూ లేనిది ఈవేళ చాలాసేపు రాస్తున్నావేమిటిరా?" అడిగాడు తండ్రి కొడుకుని.

"ఈ పెన్ను నా స్నేహితుడిదిలే! రేపొద్దున్నే వాడికివ్వాలి'చెప్పాడు పిసినారి కొడుకు.

-కెంచు చిన్నన్న
చిన్నమెట్‌పల్లి,
కొరుట్ల-మం,
జిల్లా-కరీంనగర్.

డాక్టర్ మాటలకు అవాక్కయి పోయాడు రాఘవ.

ఆడపిల్లలంటే మోయలేని భారమన్న మూర్ఖపు ఆలోచన తప్పు, తన భార్య ఆరోగ్యం గురించి తానాలో చించనే లేదు. తాను నిజంగా చదువుతున్న మూర్ఖుడే కదూ!

"నీ పిచ్చికాని! ఈ రోజుల్లోకూడా ఆడా, మగా అంటూ ఈ తేడాలేమిటయ్యా? ఆడవాళ్ళు మగ వాళ్ళ కన్నా ఏ విషయంలో తక్కువ? చెప్పు ఒక్కగానొక్క కూతురు బాగా చదివించు! ఈ పాపే మీ ఇంటికి, కంటికి వెలుగవుతుంది." దృఢంగా అంది డాక్టర్ పద్మ.

రాఘవకు కనువిప్పు కలిగింది.

"క్షమించండి డాక్టర్‌గారూ! నా భార్యను గొడ్రా లు కాకుండా కాపాడారు! మీరాడిన చిన్న అబద్ధం మా పాలిట వరమైంది." అంటూ ఆమెకు కృతజ్ఞతలు చెప్పుకొని భార్య బెడ్‌వైపు నడిచాడు రాఘవ.

"ఎప్పుడొచ్చారండి? ఇదిగోండి మన పాప! అచ్చు మీ పోలికే!" అంటూ పాపవైపు చూపించింది రజని.

"నీ ఆరోగ్యం కులాసా?" అంటూ భార్యను ప్రేమగా పలకరించి పాపను ఎత్తుకున్నాడు రాఘవ.

తనను ఎత్తుకోడానికి అంతబెట్టు చేసిన తన తండ్రి బట్టల్ని తడిపేసి, అతనికి సున్నితమైన శిక్ష వేసింది ఆ తల్లిదండ్రుల ఇంటివెలుగూ, కంటివెలుగూ అయిన ఆ అందాల పాప!

రాఘవలో వచ్చిన మార్పు ఈ దేశ సగటు దంపతు లందరిలోనూవస్తే, ఎన్నో ఆడ పసిడి మొగ్గలు వికసిస్తాయి. మానవత్వం సగర్వంగా తలెత్తుకుంటుంది.

గరిశకుర్తి రాజేంద్ర
పోస్టల్ అసిస్టెంట్,
ప్రధాన తపాల కార్యాలయము,
కామారెడ్డి - 503 111.

★




కొలనుపాక బాలరాజు, గ్రాఃగుండ్లెగూడెం, వ[illegible]అలేరు, జిల్లాఃనల్గొండ-508 101.